క్లుప్తంగా

ఆలయ కార్యవర్గం ఎన్నిక



ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలోని శివరామక్షేత్ర ఆలయ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా దుగ్యాల పాపారావు, తాళ్లపెల్లి శ్రీనివాసరావు, చైర్మన్‌గా రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్‌గా సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా కుమారస్వామి, బాలునాయక్, కోశాధికారిగా వసంతరావు, ముఖ్యసలహాదార్లుగా మోహన్‌రావు, వెంకట్‌రెడ్డి, సంపత్‌రావు, మాన్‌సింగ్ నాయక్, వెంకటేశ్వర్‌రావు, విజాకర్‌రావు, సభ్యులుగా రమేశ్, సంపత్‌రావు, లింగయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు ఎన్నికయ్యారు.

వృద్ధుడి అదృశ్యం



రాయపర్తి : మానసిక స్థితి బాగాలేని వృద్ధుడు అదృశ్యమైన ఘటన మండలంలోని గన్నారంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉల్లెంగుల సుధాకర్ మీడియాకు వివరాలు వెల్లడించారు. తన తండ్రి సమ్మయ్య శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. హైదరాబాద్‌లో ఉంటున్న తనకు గ్రామస్తుల ద్వారా సమాచారం అందడంతో బంధువుల ఇళ్లలో వెతికినట్లు, ఆచూకీ లభించలేదని చెప్పాడు. వృద్ధుడు కనిపిస్తే సెల్ నంబర్ 8897117331, 7842512160ల్లో సంప్రదించాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించాడు.

నివాళి



నర్సంపేట : పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కడారి ఇందిర ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా ఆమె మృతదేహానికి ఆ వార్డు అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ రుద్ర ఓంప్రకాశ్, 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, తదితరులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ ఇన్‌చార్జ్ శ్రీరామోజు మురళి, బీఆర్‌ఎస్ పార్టీ వార్డు కమిటీ అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, నాయకులు లక్కర్సు రమేశ్, ముత్తినేని వెంకన్న, డిష్ బాబా, కొల్లూరి రాజు, బాల్నె సుభాశ్, అలుగునూరి రమేశ్ పాల్గొన్నారు.

మంగళవారిపేటలో..



ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటకు చెందిన పెద్ద మల్లేశ్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మూడు పూల్‌సింగ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్, తదితరులు పాల్గొన్నారు.

వడ్లకొండలో..



పర్వతగిరి : మండలంలోని వడ్లకొండకు చెందిన వల్లందాస్ ఉప్పలమ్మ ఆదివారం మృతి చెందగా ఆమె మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని మృతురాలి కుమారులు లక్ష్మణ్, ఏలియా, వెంకన్నలను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు జక్కి గోపాల్, బొట్ల కనకరాజు, బొమ్మ రవి, వశపాక రవికుమార్, నరుకుడు సాలయ్య, గౌరారపు యుగంధర్ పాల్గొన్నారు.

నగదు, బియ్యం అందజేత



గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల గ్రామానికి చెందిన పోలీసు రాజు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడితో కలిసి పదో తరగతి చదువుకున్న స్నేహితులు ఆదివారం రూ.35 వేల నగదుతోపాటు 50 కిలోల బియ్యం సాయంగా అందించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో రాజు స్నేహితులు పసుల రాజేందర్, పజ్జ రాజు, రాయగిరి రాజేందర్, జహీర్, కోట బాబు, వాజిద్, వేణు, కోల విష్ణు, చందర్, సుందరయ్య, సోనీ, తదితరులు పాల్గొన్నారు.

కంకర కష్టాలు తీరేదెన్నడో..?

- వాహనాల రాకపోకలతో దుమ్ము రేగి వెతలు



కంకర వేసి వదిలివేసిన రోడ్డు

సంగెం : మండలంలోని గుంటూరుపల్లి నుంచి బొల్లికుంట వరకున్న ఒకటిన్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు మీద ప్రయాణం నరకప్రాయంగా మారిందని రైతులు, వాహనచోదకులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రోడ్డు పూర్తిగా ధ్వంసం కాగా గతేడాది ఆగస్టులో బీటీని పూర్తిగా తొలగించారు. వెంటనే కంకర పోసి అలానే వదిలేశారు. దీంతో రెండు గ్రామాల రైతులు ప్రతీరోజు తమ పాడి గేదెలు, గొర్రెలు, మేకలు, కాడెళ్లతో వ్యవసాయ బావులకు వెళ్లి రావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కంకర మీద నడకతో పశువుల గిట్టలు సైతం దెబ్బతిని భయంతో వణికపోతున్నాయని రైతులు వాపోతున్నారు. బొల్లికుంట నుంచి వరంగల్, సంగెం దిశగా ప్రయాణించే వారు, సంగెం మండలం నుంచి బొల్లికుంట మీదుగా మామునూర్, ఐనవోలు, వర్ధన్నపేట తదితర ప్రాంతాలకు ద్విచక్ర వాహనాలు, కార్లలో ప్రయాణించే వ్యక్తులు కంకరతో వాహనాలకు పంచరు అయ్యి సతమతమవుతున్నారు. రోడ్డుపై వాహనాలు వెళ్తుంటే దుమ్ము రేగి రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంటలపై దుమ్ము పేరుకుపోయి పత్తి నాణ్యత దెబ్బతింటోందని, వరిపై దుమ్ము పడడంతో పశువుల మేతకు పనికి రాకుండా పోతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి పశువులు, రైతులు, ప్రయాణికుల కంకర రోడ్డు కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

గొర్రెలకు మెత్తకాలు పడుతున్నాయి



కంకర రోడ్డుపై నడవలేక గొర్రెలకు మెత్తకాళ్లు పడుతున్నవి. రోజు మేత కోసం ఈ దారికి రాక తప్పడం లేదు. గొర్రెల కాళ్లకు ముళ్లు విరిగి ఉండడంతో రాళ్లు ఒత్తి మెత్తకాళ్లు పడుతున్నాయి. గొర్రెలు కుంటుతున్నాయి. ఇక వర్షం కురిస్తే గొర్రెలు నడిచే పరిస్థితి ఉండడం లేదు. వెంటనే రోడ్డు వేయాలి.

-బర్ల లింగయ్య, గొర్రెల కాపరి, బొల్లికుంట

ఎడ్లు, గేదెలు పారిపోతున్నాయి



వ్యవసాయ భూములకు కంకర రోడ్డు మీదుగానే వెళ్లాలి. కంకర మీద ఎడ్లు, గేదెలు నడవలేక బెదిరి పారిపోతున్నాయి. ద్విచక్ర వాహనాల టైర్లు పగిలిపోతున్నాయి. బీటీ తీసి కంకర పోసి వదిలేయడంతో ఇబ్బంది పడుతున్నాం. త్వరగా బీటీ వేసి మా కష్టాలు తీర్చాలి.

-కీర్తి కుమార్, రైతు, బొల్లికుంట

త్వరలో బీటీ వేయిస్తాం

బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో దానిని తొలగించాం. ప్రభుత్వం ఎంఆర్‌ఆర్ నుంచి రూ.40 లక్షలు మంజూరు చేయడంతో మెటల్ వేయించాం. బీటీ వేసే క్రమంలోనే గత ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పని నిలిచిపోయింది. సదరు కాంట్రాక్టరు కుచెప్పాం. మరో వారం, పది రోజుల్లో బీటీ వేయించి సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తాం.

-అభిరామ్, స్పెషల్ ఏఈ, పీఆర్

స్ఫూర్తిప్రదాత శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ



నర్సంపేట : నివాళులర్పిస్తున్న రాణాప్రతాప్‌రెడ్డి, నాయకులు

నర్సంపేట : మాజీ కేంద్ర మంత్రి, జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఆదర్శప్రాయుడిగా బీజేపీ జిల్లా నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంటు కోకన్వీనర్ కట్ల రామచంద్రారెడ్డి, దళితమోర్చా జిల్లా కోకన్వీనర్ కూనమల్ల పృథ్వీరాజ్ అభివర్ణించారు. పట్టణంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు అధ్యక్షతన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిరంతరం దేశం కోసమే తపించారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జుర్రు రాజుయాదవ్, మండల అధ్యక్షుడు గంగిడి మహేందర్‌రెడ్డి, నియోజకవర్గ ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, పట్టణ ఉపాధ్యక్షుడు శివాంజన్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని నార్లవాయిలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకన్న, నాయకులు చిలపాక రాజు, ఆకుల అనిల్, బూర రాజవీరు, నాతి అనిల్, మొలుగూరి వేణు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌లోని ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు కుసుమ సతీశ్, రత్నం సతీశ్ షా, డాక్టర్ పగడాల కాళీప్రసాద్ నివాళులర్పించి మాట్లాడారు. దేశానికి శ్యామ్ ప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లాడి తిరుపతిరెడ్డి, ఎరుకల రఘునాథ్‌రెడ్డి, గట్టికొప్పుల రాంబాబు, బాకం హరిశంకర్, కాసు శిల్ప, రాజ్‌కుమార్, శ్రీనివాస్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆబోతు రాజు మాట్లాడారు. ముఖర్జీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు జల్లి మధు, రమేశ్, రాజేందర్, లింగబత్తుల యాకస్వామి, మల్లారెడ్డి, సతీశ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వెలగక వెతలు



వీధి దీపాలు వెలగక కమ్ముకున్న చీకట్లు

సంగెం : మండలంలోని గవిచర్ల గ్రామంలోని వరంగల్–నెక్కొండ ప్రధాన రహదారి వెంట వీధి దీపాలు వెలగక ప్రజలకు వెతలు తప్పడం లేదు. అసలే వర్షాకాలం.. చీకటి పడితే అంధకారం నెలకొంటోంది. పాములు, తేళ్లు తిరుగుతుండడంతో వివిధ పనులపై ప్రజలు బయటకు రావాలంటేనే భయంతో వణికిపోతున్నారు. ప్రధాన రహదారితోపాటుగా గ్రామంలోని పలు వాడల్లో సుమారు 30కిపైగా వీధి దీపాలు సుమారు 15 రోజులుగా వెలగడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కిరణ్‌ను వివరణ కోరగా వీధి దీపాలు గాలివానకు దెబ్బతిని వెలగడం లేదని చెప్పారు. మరమ్మతు కోసం బాధ్యులకు సమాచారం ఇచ్చామన్నారు. త్వరలో మరమ్మతులు చేయిస్తామని తెలిపారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



ఖానాపురం : పాలాభిషేకం చేస్తున్న నాయకులు



చెన్నారావుపేటలో..



సంగెం : కాపులకనిపర్తిలో..



రాయపర్తిలో..

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి

ఖానాపురం : రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి, హరిబాబు మాట్లాడారు. గతంలోనూ కాంగ్రెస్ హయాంలోనే ఏకకాలంలో రుణమాఫీ చేసినట్టు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పలు దఫాలుగా రుణమాఫీ చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండల నాయకుడు ముస్తఫా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, నాయకులు వీరమనేని సాగర్‌రావు, చెడిపాక ఉపేందర్, సాంబయ్య, రాములు, రవి, వేణుగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, ఉపాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, భాస్కర్, బండి హరీశ్, శ్రావణ్‌కుమార్, బొంత శ్రీను, జోరు వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని కాపుల కనిపర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సదిరం చంద్రమౌళి, నాయకులు శ్రీను, రాజు, రవీందర్, సుమన్, సంజీవ్, మహారాజు రాజు, పల్లె రాజు, శ్రీను, తోటకూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చుతూ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, పాలకుర్తి సోమనాథ ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణమాచార్యులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, కిసాన్ సెల్ అధ్యక్షుడు చెరుకూరి నాగేశ్వర్‌రావు, నాయకులు మందపురి మహేందర్, వల్లపు కుమార్, ఊగ మునిత, పెండ్లి మహేందర్‌రెడ్డి, అఫ్రోజ్, చిర్ర మల్లయ్య, మచ్చ రమేశ్, బండి కుమార్, తీగల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

నర్సంపేట : ఉద్యమాలతోనే విద్యారంగంలోని సమస్యలు పరిష్కారమవుతాయని యూఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ స్పష్టం చేశారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం తెగబడడం బాధాకరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా యూనిఫారాలు, బుక్స్, ఇతరత్రా విక్రయిస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతోపాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ సమ్మట వర్షన్, నాయకులు అనిత, రాజు, రమేశ్, వెంకటేశ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నాటి గురువులతో పూర్వవిద్యార్థులు

నెక్కొండ : మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపంలో స్థానిక హైస్కూల్‌లో 1984–85లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. నాడు విద్యాబోధన అందించిన గురువులను ఘనంగా సన్మానించారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని సందడి చేశారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పుట్టపాక అరుణ, షేక్ ఫర్జానా, రాధారాణి, తిరుపతమ్మ, అమీర్, ఖలీల్, బొల్లం రవి, రంగునూరి కృష్ణమూర్తి, బొమ్మెర రమేశ్, పాలకుర్తి వెంకటేశ్వర్లు, దొరగాని యాకయ్య, గరికపాటి శ్రీను, అందె సత్యనారాయణ, రాపాక రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

తొర్రూరు: ఐక్యతతోనే దళిత సామాజికవర్గ సమస్యలు పరిష్కారమవుతాయని దళితరత్న గుండాల నర్సయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సోమారపు వంశీయుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ కోఆర్డినేటర్ సోమారపు వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నర్సయ్య మాట్లాడారు. దళితులు అన్నిరంగాల్లో రాణించేందుకు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరవవద్దని, సోమారపు వంశీయుల ఆత్మీయ సమ్మేళనం ఐక్యతకు నిదర్శనమన్నారు. బావితరాల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సోమారపు వెంకన్న, దళితరత్న సోమారపు ఐలయ్య, ప్రతినిధులు యాకమ్మ, మదార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి పలకల పంపిణీ

తొర్రూరు: అక్షరాభ్యాసంలో భాగంగా నేటి నుంచి ఈనెల 30వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పలకలు పంపిణీ చేయనున్నట్లు వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ తక్కెళ్లపల్లి రవీంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాసరలో పూజ చేసిన పలకలు, ప్రసాదాలను వెయ్యి ప్రాథమిక పాఠశాలలకు అందిస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు యాదాద్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు పలకలు అందిస్తామన్నారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించాలనుకునే ఉపాధ్యాయులు తొర్రూరులోని నితిన్ భవన్‌లో పలకలు తీసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 91771 48158 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నేటి నుంచి ఆర్‌యూబీ మూసివేత

సంగెం : మండలంలోని ఎల్గూర్ రంగంపేట రైల్వే అండర్ బ్రిడ్జిని నేటి (మంగళవారం) నుంచి మూసివేయనున్నట్లు రైల్వే ఐఓడబ్ల్యూ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే అండర్ బ్రిడ్జి గుంతలు తేలిన ప్రదేశంలో మరమ్మతులు చేపట్టే క్రమంలో సీసీ వేస్తున్న నేపథ్యంలో రాకపోకలను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 24 నుంచి 29 వరకు ఆర్‌యూబీని మూసివేస్తామని తెలిపారు. తిరిగి 30 నుంచి రాకపోకలు సాగించవచ్చని వివరించారు. ఎల్గూర్ రంగంపేట, పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. కాగా ఆర్‌యూబీలో నాణ్యత లేకుండా పనులు చేపట్టడంతో గుంతల పడిన విషయమై 'సాక్షి'లో వరుస కథనాలు ప్రచురితమైన విషయమై తెలిసిందే. ఈ క్రమంలోనే స్పందించిన రైల్వే అధికారులు సదరు కాంట్రాక్టర్‌తో తిరిగి నాణ్యతతో పనులు చేపట్టనుండడంతో ప్రజలు 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకరించండి

దామెర : మండల కేంద్రంలో పోచమ్మ ఆలయ పునర్నిమానికి సహకరించాలని కమిటీ చైర్మన్ రాజేందర్ అన్నారు. గడ్డం సదానందం, మేరుగు కుమార్, సార ఐలయ్య, రాజు, పిడుగు సంపత్, పెంట రాజు, గోనెల వెంకటేశ్, ఐలుకొమురు నుంచి ఆదివారం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భద్రయ్య, భిక్షపతి, అశోక్, రమణాచారి, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వితంతువులపై వివక్ష సరికాదు



దుగ్గొండి : మానవహారం నిర్వహిస్తున్న మహిళలు



రాయపర్తి: కట్ర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

దుగ్గొండి : సమాజంలో వితంతువుల పట్ల వివక్ష సరికాదని బాలవికాస ప్రతినిధి శ్రీదేవి అభివర్ణించారు. అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తొగర్రాయిలో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వితంతు వివక్షత విముక్తి ఉద్యమ ర్యాలీలో ఆమె మాట్లాడారు. భర్త చనిపోతే భార్యను బొట్టుకు, పూలకు దూరం చేయడం సరికాదన్నారు. వితంతు ఆచార నిర్మూలనకు సమాజంలోని ప్రతీఒక్కరూ నడుం బిగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు వడ్డెపెల్లి రమ, రజిత, లక్ష్మీ, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వివక్షతను రూపుమాపాలి

రాయపర్తి (వర్ధన్నపేట) : సమాజంలో వితంతువుల పట్ల వివక్షతను రూపుమాపాలని బాలవికాస ఏరియా కోఆర్డినేటర్ పిట్టల రాణి ఆకాంక్షించారు. వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాలలో ఆ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత ఆధునిక కాలంలోనూ శుభకార్యాలకు వితంతువులను దూరం పెడుతుండడం తగదన్నారు. వితంతువులు పునర్వివాహం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాలవికాస ప్రతినిధులు ఫాతిమ, అనురాధ, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

'అధికార బలంతో అడవి నరికివేత'

గూడూరు : పోలీసు ఉన్నతాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఓ వ్యక్తి తనకున్న పలుకుబడి, అధికారంతో అటవీ భూమిని పోడు భూమిగా మార్చేందుకు నరికించాడని వెంగంపేట మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆరోపించారు. మండలంలోని భూపతిపేట సమీపంలో శనివారం 1037 కంపార్ట్‌మెంట్ అడవిలో చెట్లను నరికిన ప్రదేశంలో ఆదివారం వారు మాట్లాడారు. ఈ భూమిపై సదరు వ్యక్తి కన్నేసిన విషయం ఫారెస్టు అధికారులకు తెల్సిన పట్టించుకోకుండా ఉండడం వెనుక అర్థమేంటో అర్థం కావడంలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే అడవి నరకడానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఆక్రమణకు గురికాకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భర్త కట్ల విష్ణుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, రాగల్ల కుమారస్వామి, రాఘవరెడ్డి, జరుపుల ఈర్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

గూడూరు: మారుమూల ఏజెన్సీ ప్రాంతంగా మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలతోపాటు అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల విద్యార్థులు ఇంటర్ తరువాత డిగ్రీ కోసం నర్సంపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అదే విధంగా వేసవికాలంలో ప్రమాదవశాత్తు ఎన్నో గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. వాటిని ఆర్పేందుకు ఇప్పటి వరకు గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి డిగ్రీ కళాశాలతోపాటు అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్‌యాదవ్, మండల కార్యదర్శి బందెల వీరస్వామి, కటకం బుచ్చిరాములు, ధారావత్ రమేష్ పాల్గొన్నారు.